**తెలంగాణ ప్రభుత్వము**

దేవాదాయ ధర్మాదాయ శాఖ

## శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరం

**మహావిద్యా పారాయణదారు నియామకమునకు దరఖాస్తుల ఆహ్వానము**

జి.ఓ ఎం.ఎస్.నెం. రెవెన్యూ (దేవాదాయ -1) శాఖ, తేది: 08-12-2000 రీడ్ విత్
జి.ఓ.ఎం.ఎస్.నెం. 261, రెవెన్యూ (దేవాదాయ-1) శాఖ, తేది: 20-05-2002ను అనుసరించి

**నోటిఫికేషన్ నెం. 80/బికెడి/2019, తేది: 05-02-2021**

శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాదు వారి ఉత్తర్వులు మెమో.నెం. బి2/6200/18-15, తేది: 27-11-2019ను అనుసరించి శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరము నందు పనిచేయుటకు అర్హులైన హిందూ మతస్థులు, హిందూ ధర్మానికి నిబద్ధత ఉన్న అభ్యర్థుల నుండి మహావిద్యా పారాయణదారు గ్రేడ్-3 నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

| పోస్టు వివరములు | ఖాళీల సంఖ్య |
|---|---|
| మహావిద్యా పారాయదారు | ఒకటి (01) |

దరఖాస్తుదారులు పూర్తి చేసిన దరఖాస్తులను కార్యనిర్వహణాధికారి, శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరమునకు దివి: 24-02-2021లోగా చేరేలా పంపాలి.

**గమనిక:-** దరఖాస్తుదారులు పూర్తి వివరములకై దేవాదాయ ధర్మాదాయ శాఖ వెబ్‌సైట్ www.endowments.ts.nic.in చూడగలరు మరియు దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోగలరు.

**దరఖాస్తుదారులు ఈ క్రింది అంశాలలో సర్టిఫికెట్లు కలిగి ఉండవలెను.**

1. వైదిక (స్మార్త) ఆగమమునందు ప్రభుత్వమువారిచే నిర్వహించబడిన అర్చక పరీక్షలలో కనీసం ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణులై ఉండి 888 జి.ఓ ప్రకారం చండీపారాయణదారుకు ఏ అర్హతలు విధింపబడినవో అట్టి అర్హతలకు సమానమైన అర్హతలను కలిగియుండి దేవస్థానము వారిచే నిర్వహింపబడు వ్రాత మరియు మౌఖిక పరీక్షలందు ఉత్తీర్ణత చెందుటయేగాక సదరు పరీక్షయందు అధికమైన గుణములు (మార్కులు) సంపాదించిన అభ్యర్థి మాత్రమే సదరు మహావిద్యాపారాయణదారుగా నియమింపబడును.
2. దరఖాస్తుదారులు హిందువులై ఉండవలెను.
3. అభ్యర్థులు నోటిఫికేషన్ తేది నాటికి 20 సంవత్సరాల వయోపరిమితి పూర్తి అయి 33 సంవత్సరములు పైబడి ఉండకూడదు. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన పాఠశాల ధృవీకరణ పత్రములు లేదా సంబంధిత అధికారిచే జారీచేయబడిన స్థానికత ధృవీకరణ పత్రములు గత 7 సంవత్సరములవి సమర్పించవలెను.
4. దరఖాస్తుదారులు దేవాదాయ చట్టం 30/87లోని నిబంధన 37 ప్రకారము దేవస్థానమునందు అనుసరింపబడుచున్న వైదిక (స్మార్త) ఆగమ సమయాచార (దక్షిణాచార) సాంప్రదాయములకు చెందినవారై ఉండవలెను.
5. చతురాయతనయజనసహిత కాళీ, షోడశీ సపర్యాక్రమమునందు నిష్ణాతులై దశమహా విద్యలయందు మంచి పరిజ్ఞానము కలిగియుండవలెను.
6. వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానమున ఆచారము, వాడుక సాంప్రదాయల ప్రకారం మహావిద్యా (వనదుర్గామహావిద్యా) పారాయణము జరుపుటయందు మంచి పటుత్వము కలిగియుండవలెను.

దరఖాస్తుదారులు పైన పొందుపరచిన సర్టిఫికెట్స్, వయసు ధృవీకరణకు సంబందించిన సర్టిఫికెట్, రెండు (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి పూర్తిచేసిన దరఖాస్తులు, కార్యనిర్వహణాధికారి, శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరమునకు వారి కారాల్యయమునకు తేది:10-02-2021 నుండి తేది: 24-02-2021లోగా చేరేలా పంపాలి.

అసంపూర్ణ మరియు గడువు తేది తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకొనబడవు. కవరుపై దరఖాస్తుదారుని చిరునామా (ఫోన్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐ.డి కలిగియున్న పక్షములో అట్టి వివరములను) తప్పనిసరిగా పొందుపరచవలెను.

పరిపాలనాత్మక కారణములమేరకు సెలక్షన్లను లేదా నియామకములను తాత్కాలికముగా లేదా శాశ్వతముగా వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు చట్టం ప్రకారం తనకు సంక్రమించిన అధికారముల మేరకు శ్రీ భద్రకాళీ దేవస్థానం వరంగల్ వారి కార్యనిర్వహణాధికారి హక్కు కలిగియున్నారు. ఇట్టి నిబంధనలకు అంగీకరించు అభ్యర్థులు మాత్రమే సదరు ఉద్యోగమునకు దరఖాస్తు చేయవలెను.

R. Sunitha

కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్,
శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ మహానగరం

కార్యనిర్వహణాధికారి
(సహాయ కమీషనర్)
శ్రీ భద్రకాళీ దేవస్థానము
వరంగల్ పట్టణము.